సాక్షి
అనకాపల్లి
బుధవారం, 24, ఏప్రిల్, 2024



సోషల్ మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సీఎం జగన్

పెత్తందారులపై జరిగే ఈ యుద్ధంలో మేమంతా సిద్ధం



ఒకే ఒక్కడు..
ప్రజా సంక్షేమం కోసం..
సువర్ణ పాలన మళ్లీ కొనసాగించడం కోసం..
ప్రజా వంచకుల కుట్రలను తిప్పి కొట్టడం కోసం..
దుష్ట చతుష్టయ దుర్మార్గాల నుంచి
రాష్ట్రాన్ని రక్షించడం కోసం..
నవరత్నాలతో సురక్షిత పాలన
అందించడం కోసం..
విశాఖ విశ్వ వైభవ కీర్తి ప్రతిష్టను
ఇనుమడింపజేయడం కోసం
సమరశంఖం పూరించాడు
ఒకే ఒక్కడు ఒకవైపు అనుకొని
తోడేళ్లన్నీ ఒక్కటయ్యాయి..
కానీ.. ఆ ఒక్కడికి కోట్ల అడుగులు తోడై జన ప్రభంజనమైంది. బస్సుయాత్రకు మేమంతా సిద్ధం అంటూ ముందుకు నడిచారు.
నియోజకవర్గాలు **మారినా నిలువెత్తు** అభిమానంలో **మాత్రం ఎలాంటి మార్పు లేదు.**
ఎటు చూసినా **జనజాతర కనిపించింది.**



అభిమాన నేత కోసం పీఎం పాలెం స్టేడియం వద్ద జనసందోహం

భీమిలిలో

జన జాతర



మా నమ్మకం నువ్వే జగన్



జగనన్న.. మా మద్దతు నీకేనన్నా..



ఉరిమే ఉత్సాహం.. జగనే మా నినాదం



ఆనందపురం: అభివాదం చేస్తున్న సీఎం జగన్

- మధురవాడ నుంచి తగరపువలస వరకూ సీఎం జగన్ ప్రభంజన యాత్ర
- జాతీయ రహదారికి ఇరువైపులా జయజయధ్వానాలు
- పూలు, హారతులతో స్వాగతం పలికిన మహిళలు
- మళ్లీ మీరే సీఎం కావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు
- విశాఖ జిల్లాలో అట్టహాసంగా ముగిసిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర

సాక్షి, విశాఖపట్నం : **భీమిలి నియోజకవర్గంలో** మంగళవారం సాగిన **ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్** రెడ్డి మేమంతా సిద్ధం **బస్సుయాత్రకు ప్రజలు బ్రహ్మ**రథం పట్టారు. రాత్రి **బస చేసిన ఎండాడలోని ఎం**వీవీ సిటీ నుంచి **ఉదయం 10 గంటలకు సీఎం** వైఎస్ జగన్ బస్సు **యాత్ర ప్రారంభమైంది. మన**సున్న జననేతను **చూసేందుకు బస చేసిన ప్రాంతా**నికి అభిమానులు, ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. కారుషెడ్ మీదుగా మధురవాడ, కొమ్మాది, మారికవలస, పరదేశిపాలెం, బోయపాలెం, ఆనందపురం, తగరపువలస మీదుగా బస్సుయాత్ర సాగింది. ఈ నెల 19న ఉమ్మడి విశాఖ జిల్లాలో ప్రవేశించిన సీఎం వైఎస్ జగన్ బస్సు యాత్ర దిగ్విజయంగా విశాఖలో ముగిసింది.



సీఎం జగన్‌ను చూసిన ఆనందంలో...



పీఎంపాలెం: దారిపొడవునా జేజేలు

అడుగడుగునా అదే ఆదరణ

మంగళవారం ఉదయం యాత్ర ఆరంభం నుంచి ప్రతి చోటా జనం నీరాజనాలు పలికారు. మండుటెండను లెక్కచేయకుండా చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ యాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి, పార్టీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు బస్సులో కూర్చున్నారు. మధురవాడ క్రికెట్ స్టేడియం వద్దకు వచ్చేసరికి వేలాది మంది **మహిళలు బస్సు యాత్రలో ఉన్న** జగన్‌మోహన్ **రెడ్డికి హారతులు పట్టారు. మధురవా**డ, కొమ్మాది, **మారికవలస జంక్షన్లలో వేలాది మం**ది సీఎం జగ**న్‌ను చూసేందుకు రోడ్లకు ఇరువైపులా** బారులు **తీరారు. మారికవలస దగ్గర అభిమా**నులు జగన్‌పై పూలవర్షం కురిపించారు. దారిపొడవునా జై జగనన్న నినాదాలతో యాత్ర వెంబడి సాగారు. పరదేశిపాలెం, బోయపాలెం వద్దకు మహిళలు తమ సంక్షేమ ప్రదాతను చూసేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆనందపురం దగ్గర హైవే అండర్ పాసేజ్ వేలాది మంది ప్రజలు, పార్టీ శ్రేణులతో కిక్కిరిసిపోయింది. బస్సు పైకెక్కి ప్రజలకు సీఎం జగన్ అభివాదం చేశారు.





కారణజన్ముడు నీవే జగనన్నా.. ప్లకార్డుల ప్రదర్శన

సోషల్ మీడియాతో ముఖాముఖి

ఆనందపురంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్క అభిమానికీ ఆత్మీయ అభివాదం చేసిన తర్వాత.. అక్కడి నుంచి బయల్దేరి పెద్దపల్లిలోని చెన్నా కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా కుటుంబానికి సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. అక్కడి నుంచి మధ్యాహ్నం ఒంటి గంటకు బయల్దేరారు. సీఎం వైఎస్ జగన్‌ను చూడటానికి దారిపొడవునా అభిమానులు వేచి చూశారు. విశాఖను పరిపాలన రాజధానిగా చేస్తున్నందుకు థ్యాంక్యూ సీఎం సార్ అంటూ పలుచోట్ల ప్లకార్డులతో స్వాగతం పలికారు. పలు ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలు, కార్లు, ఆటోలతో ర్యాలీగా వచ్చి బస్సు యాత్రలో పాల్గొన్నారు. అనంతరం తగరపువలస, మహరాజుపేట మీదుగా రాజాపులోవ వద్ద విజయనగరం జిల్లాలోకి సీఎం సిద్ధం బస్సుయాత్ర ప్రవేశించింది. బస్సుయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. బస చేసిన ప్రాంతంలో సీఎం జగన్‌ను మంత్రి గుడివాడ అమర్‌నాథ్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఎంపీ, తూర్పు అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ ముఖ్యనాయకులు కలిశారు.

మాడుగుల టీడీపీలో ప్యాకేజీ స్టార్లు



సీఎం రమేష్ అండతో ప్యాకేజీ స్టార్లుగా మారిన గవిరెడ్డి రామానాయుడు, పీవీజీ కుమార్ టీడీపీని ముంచేస్తారని పైలా ప్రసాదరావు విమర్శించారు. మాడుగులలో పార్టీని భూస్థాపితం చేయడమే లక్ష్యంగా వారు స్వార్థ రాజకీయాలకు తెరలేపారని, బండారును వారిద్దరూ ఓడించి వెనక్కి పంపించడం ఖాయమన్నారు. తన అనుయాయులతో ఆయన దేవరాపల్లిలో సమావేశం నిర్వహించారు.

8లో

పార్లమెంటుకు 1, అసెంబ్లీకి 13 నామినేషన్లు

8లో

- నింగిలో కాదు.. నేలపైకి దిగి వస్తే కనిపిస్తుంది..

మాడుగుల ఓ మోడల్

- అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్
- చరిత్రలో నిలిచేలా మైదాన, గిరిజన పల్లెలకు 100 తారురోడ్ల నిర్మాణం
- రూ.175 కోట్లతో జలజీవన్ మిషన్‌లో ఇంటింటి కుళాయిలు, ట్యాంక్‌లు
- నియోజకవర్గ ప్రగతిపై బహిరంగ చర్చకు సిద్ధమా?
- 36 ఏళ్లుగా ప్రజల మద్దతుతో అంచెలంచెలుగా ఎదిగాను
- సి.ఎం.రమేష్ విమర్శలపై బూడి ముత్యాలనాయుడు ధ్వజం

దేవరాపల్లి: నిత్యం చార్టెడ్ ఫ్లైట్లలో నింగిలో ఎగిరే సి.ఎం.రమేష్‌కు పల్లెల్లో జరిగిన అభివృద్ధి ఎలా కనిపిస్తుందని అనకాపల్లి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఎద్దేవా చేశారు. మాడుగుల నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని రమేష్ చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. తారువలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఎన్నడూ ఈ ప్రాంతంలో అడుగుపెట్టని స్థానికేతరుడికి ఇక్కడి విషయాలు ఎలా తెలుస్తాయన్నారు. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మారుమూల మైదాన, గిరిజన పల్లెల్లో సైతం 100 తారురోడ్లు నిర్మించామని, సుమారు రూ.175 కోట్లతో జల్‌జీవన్ మిషన్ స్కీమ్‌లో ఇప్పటికే పలు ట్యాంక్‌ల నిర్మాణం చేపట్టి ఇంటింటికీ కుళాయి నీరు అందిస్తున్నామని చెప్పారు.ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, సచివాలయ భవనాలు, ఆర్బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్, నాడు నేడులో ప్రభుత్వ పాఠశాలలు నిర్మించామని, ప్రభుత్వ ఆస్పత్రిని ఆధునికీకరించి రూపురేఖలు మార్చామని.. ఇది కాదా అభివృద్ధి అని సూటిగా ప్రశ్నించారు. బ్యాంక్ ఖాతాల్లో వేల కోట్లు ఉండటాన్ని, బ్యాంకులను మోసగించడాన్ని రమేష్ అభివృద్ధిగా భావిస్తున్నట్టు ఉందని విమర్శించారు. చరిత్రలో నిలిచేలా కోట్లాది రూపాయలతో మాడుగుల నియోజకవర్గాన్ని మోడల్‌గా అభివృద్ధి చేస్తే, కళ్లున్న కబోదిలా విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. తేదీ, సమయం చెబితే తన కారులోనే గ్రామాల్లో తిప్పి నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూపిస్తానన్నారు. తన హయాంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు తాను సిద్ధమని, దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సి.ఎం.రమేష్‌కు సవాల్ విసిరారు. తాను ఎమ్మెల్యే కాకముందే స్వగ్రామం తారువను అన్ని విధాలుగా అభివృద్ధి చేశానన్నారు. సి.ఎం.రమేష్ అవినీతి బాగోతం ఒక్కొక్కటీ బయటపడుతుంటడంతో అనకాపల్లి ప్రజలు చీదరించుకుంటున్నారని, వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు దిగజారుడు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. నీ మాదిరిగా అడ్డదారిలో రాజ్యసభ పదవిని కొనుగోలు చేయలేదని విమర్శించారు. పంచాయతీ వార్డు మెంబర్ స్థాయి నుంచి ఎంపీగా పోటీ చేసే స్థాయికి ఓటమి లేకుండా అంచెలంచెలుగా ఎదిగానన్నారు. తన పట్ల ప్రజలు ఉంచిన నమ్మకానికి ఇదే నిదర్శమన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో నిన్ను ఓడించి కడపకు, నన్ను అఖండ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.



అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు

కోలాహలంగా గణేష్ నామినేషన్





నర్సీపట్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పెట్ల ఉమాశంకర్ గణేష్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, పార్టీ ముఖ్య నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, రుత్తల ఎర్రాపాత్రుడు తదితరులతో కలిసి ఆర్వో జయరాంకు నామినేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. -నర్సీపట్నం

- హన్నన్నా.. అయ్యన్నా!

స్వార్థమే పరమావధి

- నాన్ లోకల్ నాడు వద్దు.. నేడు ముద్దు
- స్థానికేతరుడన్న నెపంతో బైరా దిలీప్‌పై వ్యతిరేకత
- అదే స్థానంలో కడప జిల్లా వాసి సి.ఎం.రమేష్‌తో చెట్టాపట్టాలు
- పెందుర్తిలో తరిమేసిన బండారుకు మాడుగుల సీటుపై స్థానిక నేతల్లో అసంతృప్తి
- మచిలీపట్నానికి చెందిన పంచకర్లకు పెందుర్తి టికెట్ ఇవ్వడంపై కినుక
- భస్మాసుర హస్తంలా పరిణమించిన అయ్యన్న నాన్ లోకల్ వ్యతిరేక నినాదం

విశాఖ సిటీ: నాన్ లోకల్ అంశం అనకాపల్లి తెలుగుదేశానికి శరాఘాతంగా మారింది. స్థానికేతరులను జిల్లా నుంచి తరిమికొట్టాలని అయ్యన్నపాత్రుడు ఇచ్చిన పిలుపే.. ఇపుడు ఆ పార్టీని భస్మాసుర హస్తంలా వెంటాడుతోంది. కూటమి తరపున ఎంపీతో పాటు రెండు ఎమ్మెల్యే స్థానాలను స్థానికేతరులకే కేటాయించడం టీడీపీ శ్రేణులకు మింగుపడడం లేదు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన స్థానిక నేతలకు మొండిచెయ్యి చూపించి.. ఆర్థిక నేరగాళ్లు, జనామోదం లేని నాన్‌లోకల్స్‌కు టికెట్లు కట్టబెట్టడంతో ఆ పార్టీ ఆశావహులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ప్యాకేజీలు పుచ్చుకొని, తమ స్వార్థానికి పార్టీ ప్రయోజనాలను బలి చేస్తున్నారని, కింది స్థాయి క్యాడర్‌కు అన్యాయం చేస్తున్నారన్న ఆవేదన వ్యక్తమవుతోంది. అయ్యన్న నాన్ లోకల్ బాణం తిరిగి తిరిగి తమ పార్టీకే తగులుతోందని టీడీపీ శ్రేణులు ఆందోళన పడుతున్నాయి.

బైరాపై స్థానికేతర ముద్ర


అనకాపల్లి ఎంపీ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ నాయకుడు బైరా దిలీప్ చక్రవర్తి ఆశించారు. చంద్రబాబు కూడా ప్రారంభంలో బైరా వైపే మొగ్గు చూపారు. అయితే ఈ స్థానం తన కుమారుడికి కేటాయించాలని అయ్యన్నపాత్రుడు గట్టిగా పట్టుబట్టారు. చంద్రబాబు సమక్షంలో జరిగిన బహిరంగ సమావేశంలోనే ఈ ప్రస్తావన తీసుకువచ్చారు. అనకాపల్లి ఎంపీ స్థానాన్ని తన కుమారుడికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బైరా దిలీప్ స్థానికేతరుడని, అతడిని అనకాపల్లి జిల్లావాసులు ఆదరించరని బహిరంగంగానే విమర్శలు చేశారు. అంతటితో ఆగకుండా స్థానికేతరులను జిల్లా నుంచి తరిమికొట్టాలని ప్రజలకు పిలుపిచ్చారు. పొత్తులో భాగంగా అనకాపల్లి ఎంపీ స్థానం బీజేపీ వశమైంది. బీజేపీ నుంచి కడప జిల్లా వాసి సి.ఎం.రమేష్ ఎన్నికల బరిలో దిగారు. స్థానికేతరుడన్న నెపంతో బైరాను వ్యతిరేకించిన అయ్యన్న.. నాన్ లోకల్ అయిన సి.ఎం.రమేష్‌తో రాసుకు పూసుకొని తిరగడం టీడీపీ నేతలకు మింగుడుపడడం లేదు. ఆర్థిక నేరగాడిగా ముద్ర పడిన సి.ఎం.రమేష్‌తో సన్నిహితంగా మెలుగుతుండడంతో ద్వితీయ శ్రేణి నాయకులు సైతం అయోమయానికి గురవుతున్నారు. ఈ దోస్తీ వెనుక 'భారీ' వ్యవహారమే నడిచిందన్న చర్చ ఆ పార్టీలో జరుగుతోంది.

రెండు అసెంబ్లీ స్థానాల్లో స్థానికేతరులే..

అనకాపల్లి ఎంపీ అభ్యర్థి స్థానికేతర అంశం ప్రజల్లోకి వెళ్లకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో కిందామీద పడుతున్న టీడీపీ నాయకులకు.. మరో రెండు అసెంబ్లీ స్థానాలను సైతం స్థానికేతరులకే కేటాయించడం మరింత తలనొప్పిగా మారింది. 2019 ఎన్నికల్లో పెందుర్తిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అదీప్‌రాజ్ చేతుల్లో ఓడిపోయిన బండారు సత్యనారాయణమూర్తికి ఈసారి కూడా ఐవీఆర్ఎస్ సర్వేలో ప్రతికూలంగా రిపోర్టు రావడంతో చంద్రబాబు అతడికి టికెట్ నిరాకరించారు. ఈ స్థానాన్ని జనసేనకు కేటాయించారు. దీంతో బండారు అలకపాన్పు ఎక్కారు. ఈ క్రమంలో సి.ఎం.రమేష్ బండారుతో చర్చలు జరిపి చంద్రబాబుతో రహస్య భేటీ ఏర్పాటు చేయించి మాడుగుల టికెట్ వచ్చేలా చక్రం తిప్పారు. దీంతో స్థానికులైన గడిరెడ్డి రామానాయుడు, పైలా ప్రసాద్‌లను పక్కన పెట్టి పెందుర్తిలో తరిమేసిన మరో స్థానికేతరుడిని మాడుగులకు తీసుకువచ్చారు. అలాగే పెందుర్తి అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్న పంచకర్ల రమేష్‌బాబు కూడా మచిలీపట్నానికి చెందిన నేత. ఇలా మరో రెండు స్థానాలను కూడా నాన్ లోకల్స్‌కు టికెట్లు కేటాయించడం ఆ పార్టీ ఆశావహులకు మింగుడుపడడం లేదు.

నోరు మెదపని అయ్యన్న..

బైరా విషయంలో స్థానికేతరుడని ఘాటు విమర్శలు చేసిన అయ్యన్న పాత్రుడు ఇపుడు మాడుగుల, పెందుర్తి టికెట్లు నాన్‌లోకల్స్‌కు కేటాయించినా నోరు మెదపకపోవడం గమనార్హం. నాన్‌లోకల్స్‌ను జిల్లా నుంచి తరిమికొట్టాలని అయ్యన్న ఇచ్చిన పిలుపు.. ఇపుడు ఆ పార్టీ అభ్యర్థులను వెంటాడుతోంది. స్థానికేతర ముద్ర పడకుండా ప్రజల్లోకి ఎలా వెళ్లాలన్న అంశంపై తర్జనభర్జన పడుతున్నారు. తన కొడుకు టికెట్ కోసం అయ్యన్న వేసిన ఎరకు టీడీపీ అభ్యర్థులే చిక్కారంటూ టీడీపీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నాన్‌లోకల్ అంశం ప్రజల్లోకి వెళితే ఓటమి తప్పదని ఆందోళన చెందుతున్నారు.



క్లుప్తంగా

పార్లమెంట్‌కు 1, అసెంబ్లీకి 13 నామినేషన్లు

తుమ్మపాల: జిల్లాలో పార్లమెంట్‌కు ఒకటి, అసెంబ్లీ స్థానాలకు 13 నామినేషన్లు మంగళవారం దాఖలయ్యాయి. పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా కర్రి విజయలక్ష్మి (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా) నామినేషన్ వేశారు. అసెంబ్లీ నియోజకవర్గాలలో నర్సీపట్నం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పెట్ల ఉమాశంకర్ గణేష్, పెట్ల కళావతి రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా బయపురెడ్డి భద్రాచలం నామినేషన్లు దాఖలు చేశారు. చోడవరం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జగత శ్రీనివాసరావు, మాడుగుల నుంచి టీడీపీ అభ్యర్థిగా బండారు సత్యనారాయణమూర్తి, అనకాపల్లి నుంచి జైభారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా కనిశెట్టి సురేష్‌బాబు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఇళ్ల రామ గంగాధరరావు, అవినాష్ ఇళ్ల, స్వతంత్ర అభ్యర్థిగా వి.వి. రామచంద్రరావు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా పాలమరశెట్టి అంబికాదేవి, యలమంచిలి నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా సుందరపు రవికుమార్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకాల అనంతరామనర్సింగరావు, పాయకరావుపేట నుంచి స్వతంత్ర అభ్యర్థిగా యేసయ్య బూర్తి, టీడీపీ నుంచి అనిత వంగలపూడి నామినేషన్లు సమర్పించారు.

లారీ ఢీకొని కూలీ దుర్మరణం


మృతుడు సత్తిబాబు

యలమంచిలి రూరల్ : రోడ్డు దాటుతున్న కూలీని లారీ ఢీకొట్టిన ప్రమాదంలో మంగళవారం రాత్రి నాతవరం మండలం జిల్లేడిపూడి గ్రామానికి చెందిన ఇతా సత్తిబాబు(35) దుర్మరణం పాలయ్యాడు. చెరకు తోట నరికివేత పని కోసం వచ్చిన సత్తిబాబు యలమంచిలి మండలం రేగుపాలెం హైవే కూడలికి సమీపంలో రోడ్డు దాటుతుండగా అనకాపల్లి నుంచి తుని వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. దీంతో తలకు బలమైన గాయమై తీవ్ర రక్తస్రావం కావడంతో సత్తిబాబు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన యలమంచిలి రూరల్ ఎస్ఐ పైల సింహాచలం మృతుని కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు.

ఉపాధి కూలీ మృతి

ఎస్.రాయవరం : మండల కేంద్రానికి చెందిన ఉపాధి కూలి మహిళ ఆకస్మికంగా మృతి చెందినట్టు ఏపీవో సత్యవతి తెలిపారు. గ్రామానికి చెందిన ఎలుచూరి అమ్మాజీ(56) రోజూ మాదిరిగా చెరువులో కూలికి వెళ్లి తిరిగి వస్తుండగా పని ప్రదేశం వద్ద ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందినట్టు తోటి కూలీలు ద్వారా తెలిసిందన్నారు. అయితే మృతురాలు అమ్మాజీ ఎండతీవ్రత వల్ల , లేదా గుండెపోటు వల్ల కాని మృతి చెందిన ఉండివచ్చని భావిస్తున్నారన్నారు. విషయం తెలిసిన వెంటనే ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీవో సత్యవతి మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

మాడుగుల టీడీపీలో ప్యాకేజీ స్టార్లు

- బండారును సైతం ముంచేయనున్న గవిరెడ్డి, పీవీజీ
- సీఎం రమేష్‌కు తగిన గుణపాఠం చెబుతాం
- మాడుగుల టీడీపీ నేత పైలా ప్రసాదరావు ఘాటు విమర్శలు


దేవరాపల్లిలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నేత పైలా ప్రసాదరావు

దేవరాపల్లి: మాడుగుల నియోజకవర్గంలో ప్యాకేజీ స్టార్లు మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, ఇన్‌చార్జి పీవీజీ కుమార్ కుట్రలతోనే తనకు కేటాయించిన టీడీపీ టికెట్, నాన్ లోకల్ బండారు సత్యనారాయణమూర్తికి ఇచ్చారని అదే పార్టీకి చెందిన పైలా ప్రసాదరావు విమర్శించారు. మంగళవారం దేవరాపల్లిలో తన వర్గీయులతో నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. తనకు కేటాయించిన సీటును అకస్మాత్తుగా మార్పు చేయడం తననెంతో బాధించిందన్నారు. ఇది నియోజకవర్గ కేడర్‌ను, ప్రజలను అవమాన పరచడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తనను నాన్ లోకల్ అని విమర్శించి, పెందుర్తికి చెందిన వ్యక్తికి ఎలా మద్దతిస్తున్నారని గవిరెడ్డి, పీవీజీని ప్రశ్నించారు. మాడుగులలో టీడీపీని భూస్థాపితం చేయడమే లక్ష్యంగా ప్యాకేజీ స్టార్లు స్వార్థ రాజకీయాలకు తెరలేపారని పైలా ఘాటుగా విమర్శించారు. బండారును వారిద్దరూ ఓడించి వెనక్కి పంపించడం ఖాయమన్నారు. గ్రామాల్లో గ్రూపు రాజకీయాలతో ఎంతోమంది టీడీపీ శ్రేణుల జీవితాలను నాశనం చేసిన నీచుడు గవిరెడ్డి అని ధ్వజమెత్తారు. గ్రామాలకు వస్తే గవిరెడ్డిని తరిమి తరిమి కొట్టాలని కోరారు. కుట్ర రాజకీయాల నుంచి మాడుగులను కాపాడుకుందామన్నారు. ఈ నెల 25వ తేదీలోగా అధిష్టానం దిగివచ్చి తనకు బి-ఫారం ఇవ్వాలని, లేకుంటే 26న కె.కోటపాడులో భారీ బహిరంగ సభ నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని అల్టిమేటం జారీ చేశారు. మాడుగుల టీడీపీ అభ్యర్థి మార్పులో అనకాపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ పాత్ర ఉందని పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బహిరంగంగా విమర్శించారు. చీడికాడలో పైలా ప్రసాదరావుతో కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మాడుగుల అభ్యర్థి పైలా ప్రసాదరావు అని, ఎలాంటి మార్పు ఉండబోదని ప్రకటించి ఇలా కుట్రలు చేయడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాన్ లోకల్ వ్యక్తి ఎంపీ అభ్యర్థికి సైతం తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

ఘనంగా మరిడమ్మ వారి జాతర


శ్రీమరిడిమహాలక్ష్మి అమ్మవారు


అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు


చిడతల కోలాటం

నర్సీపట్నం : పట్టణ వాసులు శ్రీమరిడిమహాలక్ష్మి వారి పండగను మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. ప్రతి మూడేళ్లకోసారి ప్రజలు పండగను జరుపుకోవడం అనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా పండగను ప్రజలు జరుపుకొన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు వేకువజాము నుండి ఆలయం వద్ద బారులు తీరారు. ఎంతో భక్తిశ్రద్ధలతో మహిళలు కలసాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించారు. రెల్లివీధి నుండి ప్రారంభమైన అమ్మవారి జాతర పోలీసు స్టేషన్, అబిద్‌సెంటర్ మీదగా అమ్మవారి ఆలయానికి చేరుకుంది. అమ్మవారి జాతరలో డప్పు వాయిద్యాలు, నేల డాన్సులు, చిడతల కోలాటం, శక్తి వేషాలు, శ్రీకృష్ణుడు వేషధారణ విశేషంగా ఆకట్టుకున్నాయి. పెద్ద ఎత్తున బాణాసంచాల కాల్చారు. అమ్మవారి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నేత్రపర్వం.. వసంతోత్సవం

- వర్ణశోభితమైన సింహగిరి
- విశేషంగా చక్రస్నానం


గంగధార వద్ద చక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా ఆరో రోజు మంగళవారం చూర్ణోత్సవం, వసంతోత్సవం, చక్రస్నానాలను వైభవంగా జరిపించారు. ఉదయం 6.30 గంటలకు కార్యక్రమాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. స్వామి వారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను, చక్రపెరుమాళ్లు, ఆళ్వారులను కల్యాణ మండపంలో అధిష్టింపజేసి, విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం నిర్వహించారు. పసుపుకొమ్ములను దంచి కొట్నాలు సేవ జరిపించారు. వసంతాలను ఉత్సవ మూర్తుల వద్ద ఉంచి పూజలు చేశారు. అర్చకులు ఆలయ బేడా ప్రదక్షిణ చేసి, అంతరాలయంలో స్వామివారి మూల విరాట్‌కి, ఆలయంలో దేవతా మూర్తులకు ఆ వసంతాలను సమర్పించారు. ఉత్సవ మూర్తులను ఒక పల్లకీలో, చక్రపెరుమాళ్లు, ఆళ్వారులను మరో పల్లకీలో గంగధార వద్దకు తీసుకెళ్లి గంగధార, పంచామృతాలతో పంచ కలశ స్నపనం నిర్వహించారు. చక్రస్నానాన్ని ఘనంగా నిర్వహించారు.

యలమంచిలిలో ప్రత్యేక రైళ్లకు హాల్టు

యలమంచిలి రూరల్: సమ్మర్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలుకు యలమంచిలిలో హాల్టు సౌకర్యం కల్పిస్తూ ఉన్నతాధికారులు నిర్ణయించినట్టు స్థానిక రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ ఆకుల సురేష్‌కుమార్ మంగళవారం రాత్రి తెలిపారు. విశాఖపట్నం నుంచి చెన్నై వెళ్లే 08557, చెన్నై నుంచి విశాఖపట్నం వచ్చే 08558 నంబర్ల సమ్మర్ స్పెషల్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు యలమంచిలిలో హాల్టు సౌకర్యం కల్పించారన్నారు. ఈ నెల 27 నుంచి ఈ రైళ్లు తిరుగుతాయన్నారు. వచ్చే నెల 4, 11, 18, 25 తేదీల్లో, జూన్‌లో 01, 08, 15, 22, 29 తేదీల్లో 08557 నంబరు గల రైలు విశాఖ నుంచి చెన్నైకు బయలుదేరి వెళుతుందన్నారు. 08558 నంబరు గల వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 28న, వచ్చే నెల 05, 12, 19, 26 తేదీలు, జూన్‌లో 02, 09, 16, 23, 30 తేదీల్లో ప్రయాణిస్తుందన్నారు.

ఎన్నికల కోడ్ అతిక్రమణలపై సమాచారమివ్వండి

- ఫిర్యాదులకు కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 08924 226599
- ఎంసీసీ నోడల్ అధికారి ప్రసాద్

తుమ్మపాల : సార్వత్రిక ఎన్నికల్లో నియమావళిని సంపూర్ణంగా అమలు చేసేందుకు ప్రజలు సహకరించాలని ఎంసీసీ నోడల్ అధికారి బి.ప్రసాద్ కోరారు. నియమావళి అమలుకు జిల్లాలో నిరంతరం ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌ల ద్వారా నిఘా పెట్టి వీడియోలు తీస్తున్నట్టు చెప్పారు. అదేవిధంగా పోలీసు, ఎక్సైజ్ అధికారులు నిరంతరం నిఘాలో సారా, గంజాయి, మత్తు పదార్థాలు పట్టుబడుతున్నాయని తెలిపారు. ఎక్కడైనా నియమావళి ఉల్లంఘనలు జరుగుతున్నా, జరిగే అవకాశం ఉన్నట్టు తెలిసినా ప్రజలు వెంటనే కంట్రోల్ రూమ్ ఫోన్ నెం .08924 226599 కు ఫోన్ చేయాలని కోరారు. ఫోన్ కాల్ అందుకున్న వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు రంగంలోకి దిగుతాయన్నారు. అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీల నిర్వహణ, నిషిద్ధ ప్రాంతాలైన ప్రార్థనా స్థలాలలో, కులాలు, మతాల వారీగా సమావేశాలు నిర్వహించడం, కానుకలు అందజేయడం, విలువైన ఆభరణాలు, ఉపకరణాలు పంచడం, ప్రలోభాలకు, ఆకర్షణలకు గురిచేయడం వంటి చర్యలు ఎవరు చేపట్టినా వెంటనే తెలపాలన్నారు. డబ్బు, సారా, గంజాయి వంటి మత్తు పదార్థాలు నిల్వ చేయడం, సరఫరా చేయడం నేరమని వాటి ఆచూకీ తెలిసిన తక్షణమే ఫోన్ చేయవచ్చన్నారు. అనుమతి లేని బ్యానర్లు, హోర్డింగ్‌లు, కరపత్రాలు, గోడపత్రికలు, ఫ్లెక్సీలు నిషిద్ధమన్నారు. అనుమతి లేని ప్రాంతాల్లో ప్రసంగాలు చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగేలా పెద్ద శబ్దాలతో లౌడ్ స్పీకర్లలో ప్రచారం చేయడం, ప్రజలను పదే పదే ఒత్తిడి చేయడం, పరోక్షంగా హెచ్చరికలు చేయడం కూడా నిబంధనలను ఉల్లంఘించమేనని చెప్పారు.

ప్రచార పర్వం


ఓటుతో దీవించమ్మా : పాయకరావుపేట మండలం రాజవరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో వృద్ధురాలి ఆశీర్వాదం తీసుకుంటున్న ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు


సంక్షేమ 'ధర్మ' ప్రచారం : బుచ్చెయ్యపేట మండలం ఎల్.బి.పురంలో మైక్ ద్వారా ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న విప్ ధర్మశ్రీ


అన్నా.. ఫ్యానుకే ఓటు : కె.కోటపాడులో ప్రచారం చేస్తున్న మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ

రాజయ్యపేటలో టీడీపీ,జనసేనలకు ఝలక్


పార్టీలో చేరిన వారినుద్దేశించి మాట్లాడుతున్న కంబాల జోగులు తదితరులు


టీడీపీ,జనసేన నాయకులకు కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న జోగులు


పార్టీలో చేరిన వారితో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కన్నబాబు

- 200 మంది వైఎస్సార్‌సీపీలో చేరిక
- కండువాలు కప్పి ఆహ్వానించిన కంబాల జోగులు

నక్కపల్లి: మండలంలో పెద్ద మత్స్యకార గ్రామం రాజయ్యపేటలో తెలుగుదేశం, జనసేన పార్టీలకు ఝలక్ తగిలింది. ఈ రెండు పార్టీలకు చెందిన సుమారు 200 మంది మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, కాపుకార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తిలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ముఖ్యుల్లో సీనియర్ నాయకులు పిక్కి మాధవ, పిక్కి చిట్టమ్మ, మైలపల్లి బాబ్జి, మైలపల్లి నాగేశు, మైలపల్లి సతీష్, వాసపల్లి అప్పలరాజు, అర్జల్లి రాము, అర్జల్లి నల్ల, అర్జల్లి అప్పలరాజు, బొంది రమణ, మైలపల్లి వెంకన్న, మైలపల్లి దేముడు, మైలపల్లి కాశీరావు, పిక్కి కోదండరావు, పాలకొల్లు అప్పలరాజు, చొక్కా ఎరకయ్య, పిక్కి దానయ్య, చోడిపల్లి జగ్గ, కారే బంగారి తల్లి, కారే అదిరాజు, గనగళ్ల లక్ష్మణ, సిహెచ్.రాము, ఎం. తాతీలు, పి.పాపమ్మ, ఎం. జగ్గ, కె.కోనారి, జి. తాతీలు, కె.సింహచలం, ఎం. అప్పలరాజు కె.కోదండరావు కుటుంబాలకు చెందినవారు ఉన్నారు. వీరంతా జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై మళ్లీ ఒకసారి జగనన్నను సీఎంను చేసుకునేందుకు పార్టీలో చేరుతున్నామని తెలిపారు. టీడీపీ హయాంలో వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతి కోసం నెలల తరబడి అధికారులు, టీడీపీ నాయకుల ఇళ్ల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేటనిషేధ సమయంలో ఇచ్చే పరిహారాన్ని పదివేల రూపాయలకు పెంచి రెండు నెలల్లోపే నేరుగా మా బ్యాంకు అకౌంట్లలో వేస్తున్నారన్నారు. డీజిల్‌పై సబ్సిడీ పెంచారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు మాట్లాడుతూ ఈ ప్రాంత మత్స్యకారుల కోసం ఫిష్‌ల్యాండింగ్ సెంటరు కూడా మంజూరు చేశామన్నారు. ఎన్నికల కోడ్ అనంతరం పనులు ప్రారంభమవుతాయన్నారు. ఇక్కడ జెట్టీ నిర్మిస్తే మత్స్యకారులు వలసలు వెళ్లే పరిస్థితి ఉండదన్నారు.

టీడీపీ నుంచి 100 మంది వైఎస్సార్‌సీపీలో చేరిక

రాంబిల్లి : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని భారీ మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యు.వి. రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. రాంబిల్లిలో మంగళవారం గజిరెడ్డిపాలెం టీడీపీకి చెందిన చేపల గోవింద్, ఎరిపిల్లి కాశీబాబు, చేపల గాంధీతో పాటు సుమారు 100 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి కన్నబాబు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా ముత్యాలనాయుడును ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. జగనన్న సంక్షేమం, అభివృద్ధిని గ్రామాల్లో వివరించి పార్టీ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ(తేజ), ఎంపీపీ జి.శిరిషశ్రీనుబాబు, పార్టీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్, వైఎస్సార్‌సీపీ నాయకులు నూకరాజు, చిట్టిబాబు పాల్గొన్నారు.


నేడు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రాక

- భద్రత ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు


నెహ్రూచౌక్‌ను పరిశీలిస్తున్న ఎన్ఎస్‌జీ డీఎస్పీ రాకేష్‌కుమార్, పోలీస్ సిబ్బంది

అనకాపల్లి: స్థానిక నెహ్రూచౌక్‌లో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ బుధవారం సాయంత్రం 6 గంటలకు బహిరంగ సమావేశం నిర్వహించనున్నారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ డీఎస్పీ రాకేష్ కుమార్.. అనకాపల్లి డీఎస్పీ అప్పలరాజు, సిబ్బందితో కలిసి సుంకర మెట్ట జంక్షన్ నుంచి నెహ్రూ చౌక్ వరకు రహదారిని పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లపై చర్చించారు.

అప్పుల బాధతో వ్యక్తి మృతి



పిల్లర్‌కు ఉరివేసుకున్న రమణబాబు, పక్కన (ఫైల్)

అనకాపల్లి : అప్పుల బాధ తట్టుకోలేక మనస్తాపం చెంది స్థానిక కుమ్మరి వీధికి చెందిన కొత్తూరు రమణబాబు (32) ఇంటి సమీపంలో సెల్ఫీ వీడియో తీసుకుని మంగళవారం తెల్లవారుజామున ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు పట్టణ దిశ పోలీస్‌స్టేషన సమీపంలో సెల్‌ఫోన్ దుకాణంలో పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే సోమవారం రాత్రి దుకాణం నుంచి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి పడుకున్నాడు, తెల్లవారుజాము 3గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వచ్చి మహానందీశ్వరుడు ఆలయ సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న గృహ పిల్లర్‌కు ఉరి వేసుకున్నాడు. అంతకు ముందు మృతుడు సెల్ఫీ తీసుకుని భార్యకు, స్నేహితులకు పంపించాడు. మృతుడికి భార్య గంగాభవాని, పాప, బాబు ఉన్నారు. విషయం తెలుసుకున్న పట్టణ సీఐ జి.శంకర్‌రావు, ఎస్ఐ సత్యనారాయణ, క్లూస్ టీం బృందం సంఘటన స్థలానికి చేరుకుని మృతుని వివరాలను సేకరించి, పోస్టుమార్టం నిమిత్తం ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు. రమణబాబు భార్య గంగాభవానీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఆధ్యాత్మిక కూడలి...కంచుగుమల


సుబ్రమణ్యస్వామి (నాగదేవత)విగ్రహం


వినాయక విగ్రహం


సూర్యభగవానుడి విగ్రహం


వేంకటేశ్వరస్వామి విగ్రహం

- రూ.25 లక్షలతో దేవతామూర్తుల విగ్రహాలు
- ప్రారంభోత్సవానికి సిద్ధం
- రిటైర్డు బ్యాంకు ఉద్యోగి వితరణ

రోలుగుంట : నర్సీపట్నం -వడ్డాది ఆర్అండ్‌బీ మార్గంలో కంచుగుమల కూడలి వద్ద రూ.25 లక్షల విలువ గల దేవతామూర్తులు విగ్రహాలు నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. కంచుగుమల గ్రామానికి చెందిన పరవాడ రామలక్ష్మణ దొర హైదరాబాద్‌లో బ్యాంకు ఉద్యోగం చేసేవారు. నాలుగేళ్ల క్రితం స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసి గ్రామానికి వచ్చి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన సొంత భూమిని అర ఎకరా స్థలాన్ని కేటాయించారు. ఒకే చోట పుణ్యక్షేత్రాల దర్శనభాగ్యం కలిగేలా దేవతామూర్తుల సమాదాయం ఏర్పాటు చేయాలని భావించి ముందుగా 50 అడుగుల ఎత్తయిన రామలక్ష్మణ విగ్రహాలు నిర్మించారు. తరువాత ఇటీవల కాలంలో ఈ విగ్రహం పక్కనే మూడడుగులు వినాయక విగ్రహం, ఆరడుగుల వేంకటేశ్వరస్వామి, ఐదడుగుల పార్వతీపరమేశ్వరులు, మూడున్నర అడుగుల సుబ్రహ్మణ్యస్వామి విగ్రహం, నాలుగడుగుల సూర్యభగవానుడి విగ్రహం..ఇలా ఒకదాని పక్కన ఒకటి ఏర్పాటు చేశారు. దీనికోసం రూ.25 లక్షలు తన సొంత నిధులు వెచ్చించారు. వీటిని త్వరలోనే ప్రారంభోత్సవం చేస్తామని, భక్తుల దర్శనానికి సదుపాయాలు కల్పిస్తామని విగ్రహదాత తెలిపారు.

అధిక నగదు, విలువైన వస్తువులతో ప్రయాణించొద్దు

తుమ్మపాల: జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎక్కువ మొత్తంలో నగదు, విలువైన ఆభరణాలు, వస్తువులతో ప్రయాణాలు చేయవద్దని గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్ ఎల్.డి.ఎం. సత్యనారాయణ తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ టీమ్‌ల వారిచే సీజ్ చేయబడి, ఎఫ్ఐఆర్ నమోదు కాకుండా, రాజకీయ పార్టీలతో సంబంధం లేని ప్రజలు తమ అవసరాల నిమిత్తం తీసుకువెళ్తున్న నగదు, వస్తువులను తగిన ఆధారాలతో కమిటీ విచారణ చేస్తుందన్నారు. ప్రజలు ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుని తమ అవసర నిమిత్తం ముఖ్యమైన వస్తువులను మాత్రమే తీసుకువెళ్లాలని సూచించారు. పట్టుబడిన సొమ్ము, వస్తువులపై తగిన ఆధారాలు చూపించి టీమ్‌ల వారిచే స్టేట్‌మెంట్ చేయించుకోవాలన్నారు. అనంతరం జిల్లా గ్రీవెన్స్ కమిటీని సంప్రదించాలన్నారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. మరింత సమాచారం కోసం లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ 92901 29847కు సంప్రదించాలన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి
భరత్‌కుమార్ నామినేషన్



అనకాపల్లి: వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ స్థానిక గాంధీనగరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బుధవారం నామినేషన్ వేయనున్నట్టు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామ రాజు, పార్టీ మండల అధ్యక్షుడు గొర్లి సూరి బాబు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక రింగ్ రోడ్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి మలసాల భరత్‌కుమార్ బయలుదేరుతారని పేర్కొన్నారు. పార్టీ కార్యాలయం నుంచి ఉదయం 9గంటలకు భారీ బైక్ ర్యాలీతో రింగు రోడ్డు, వన్‌వే ట్రాఫిక్ డౌన్, చేపల బజార్, చిన్న నాలుగురోడ్ల జంక్షన్, వేల్పులవీధి జంక్షన్, నెహ్రూచౌక్, రామచంద్రా థియేటర్ రహదారి, విజయరామరాజుపేట మీదుగా గాంధీనగరంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకుంటారని తెలిపారు. కార్పొరేటర్లు, వివిధ దేవాలయాల చైర్మన్లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, గ్రామ సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు.

కశింకోట మండలం నుంచి..

కశింకోట: వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ నామినేషన్ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, అభిమానులు మండలం నుంచి భారీ సంఖ్యలో తరలి వెళ్లనున్నారు. ఎంపీపీ కలగా లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్ రాజు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, పార్టీ మండలాధ్యక్షుడు మలసాల కిషోర్, మండల సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్యనాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు పెంటకోట శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పార్టీ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో తరలివెళ్లనున్నారు.



వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం



కశింకోట గోవిందరావు కాలనీలో బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు



బట్లపూడిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీటీసీ ముమ్మిన అప్పలనాయుడు



వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటు వేయాలని లక్ష్మీదేవిపేటలో వృద్ధురాలిని కోరుతున్న జాజుల రమేష్

- పలు ప్రాంతాల్లో జోరుగా ప్రచారం

కశింకోట: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు అన్నారు. సోమ, మంగళవారాల్లో స్థానిక పూసర్లవీధి,గోవిందరావుకాలనీ, సత్తెమ్మకాలనీల్లో జరిగిన బూత్ కమిటీల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్లాది రూపాయలతో కశింకోట, వెదురుపర్తి గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్వహించినట్టు చెప్పారు. మళ్లీ వైఎస్సార్ సీపీని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయనున్నట్టు ఆయన తెలిపారు. విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణారావు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో ప్రతిచోట సీఎం బస్సు యాత్రకు, బహిరంగ సభలకు అశేష జనవాహిని తరలివస్తున్నట్టు చెప్పారు. మండలంలోని చింతలపాలెంలో నిర్వహించిన బహిరంగ సభకు అశేషంగా వచ్చిన జనం, పార్టీ శ్రేణులు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ బుధవారం అనకాపల్లిలో నామినేషన్ వేయనున్నారని,ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు తరలి వచ్చి ఆశీర్వదించి విజయవంతం చేయాలని కోరారు. సర్పంచ్ మంత్రి జయరజని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్‌లను గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మంత్రి పీటర్ వైజ్‌మెన్, వైఎస్సార్ సీపీ బూత్ కమిటీల కన్వీనర్లు, సభ్యులు, గృహ సారథులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

అనకాపల్లి: పట్టణం, మండలంలోని పలు ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు మంగళవారం జోరుగా ప్రచారం నిర్వహించారు. స్థానిక లక్ష్మీదేవిపేట 83వ వార్డు ఇన్‌చార్జి జాజుల రమేష్ లక్ష్మీదేవిపేటలో ఇంటింటి ప్రచారాన్ని జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కొమ్మాని శంకర్, రాయవరపు జోగిరాజు, యల్లపు నానాజీ, పాము సన్నిబాబు, మేడిశెట్టి గణేష్, మళ్ల సత్యనారాయణ, కొండపల్లి నాగరాజు, రేబాక త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో బట్లపూడిలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని ఎంపీటీసీ ముమ్మిన అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ నొట్ల చంద్రశేఖర్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొడ్డి నాగేశ్వరావు, పార్టీ నాయకులు ఎం.వి.వి. గణేష్, నొట్ల శ్రీనివాసరావు, ఎం.రఘు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు అభినందన



తాళ్లపాలెం హైస్కూలులో టెన్త్‌లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం విజయలక్ష్మిసుమన్

కశింకోట: ఇష్టపడి చదివితే సాధించలేనిదంటూ ఏమీ ఉండదని తాళ్లపాలెం జెడ్పీ హైస్కూలు హెచ్‌ఎం వై.విజయలక్ష్మి సుమన్ అన్నారు. మండలంలోని తాళ్లపాలెం హైస్కూలులో టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తృతీయ స్థానం పొందిన ఇదే స్కూలు విద్యార్థి వై.అభిరాంతోపాటు ప్రతిభావంతులైన విద్యార్థులను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టెన్త్‌లో 500 మార్కులకు పైబడి 13 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఐదుగురు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులతోపాటు ఉత్తీర్ణులైన ఇతర విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మానసా నాగమ్మతల్లిని దర్శించుకున్న భరత్‌కుమార్



పాత బర్మాకాలనీలో మానసా నాగమ్మతల్లిని దర్శించుకుంటున్న భరత్‌కుమార్

అనకాపల్లి: గ్రామదేవతల ఉత్సవాలను ఎన్నికల నిబంధనలను పాటిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ అన్నారు. స్థానిక 82వ వార్డు పరిధి పాతబర్మాకాలనీలో శ్రీ మానసా నాగమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భరత్‌కుమార్‌ను దుశ్శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.









క్లుప్తంగా

ఘనంగా కృష్ణసాయి మందిర వార్షికోత్సవం

అనకాపల్లి: స్థానిక గవరపాలెంలోని కృష్ణసాయి మందిరం 9వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. సాయిబాబా మూలవిరాట్‌కు పంచామృతాలు, పాలతో అభిషేకాలు నిర్వహించారు. యల్లపు వెంకటరమణ, మురళి దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. మాజీ మున్సిపల్ చైర్మన్ మళ్ల సాంబశివరావు, కమిటీ సభ్యులు కర్రి శివ, కొణతాల పూర్ణచంద్రరావు,కాండ్రేగుల పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య ప్రతాపంతో విలవిల



కశింకోటలో జన సంచారం లేక బోసిపోయిన ప్రధాన రహదారి

కశింకోట: సూర్య ప్రతాపంతో మంగళవారం మండల ప్రజలు విలవిలలాడారు. ఇక్కడ అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంది. ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు ప్రజలు సాహసించలేదు. దీంతో కశింకోటలోని ప్రధాన రహదారులు, వీధులు జన సంచారం లేక వెలవెలబోయాయి.ఎండ వేడిమి భరించ లేక వృద్ధులు,పిల్లలు ఇబ్బంది పడ్డారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అనకాపల్లి: విద్యుత్ మరమ్మతు పనుల కారణంగా పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఏపీఈపీడీసీఎల్ ఈఈ కె.రాజశేఖర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వన్‌వే ట్రాఫిక్ డౌన్, కస్పా వీధి, బండిగాడి వీధి, ఎన్టీఆర్ ఆస్పత్రి ఏరియా, కూరగాయల మార్కెట్ ఏరియా, కర్రి వారివీధి, పెరుగు బజార్, సాయి బృందావన్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు పేర్కొన్నారు.

మాడుగుల టీడీపీలో ప్యాకేజీ స్టార్లు

- బండారును సైతం ముంచేయనున్న గవిరెడ్డి, పీవీజీ
- సీఎం రమేష్‌కు తగిన గుణపాఠం చెబుతాం
- మాడుగుల టీడీపీ నేత పైలా ప్రసాదరావు ఘాటు విమర్శలు



దేవరాపల్లిలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నేత పైలా ప్రసాదరావు

దేవరాపల్లి: మాడుగుల నియోజకవర్గంలో ప్యాకేజీ స్టార్లు మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, ఇన్‌చార్జి పీవీజీ కుమార్ కుట్రలతోనే తనకు కేటాయించిన టీడీపీ టికెట్, నాన్ లోకల్ బండారు సత్యనారాయణమూర్తికి మళ్లిందని అదే పార్టీకి చెందిన పైలా ప్రసాదరావు విమర్శించారు. మంగళవారం దేవరాపల్లిలో తన వర్గీయులతో నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. తనకు కేటాయించిన సీటును అకస్మాత్తుగా మార్పు చేయడం తననెంతో బాధించిందన్నారు. ఇది నియోజకవర్గ కేడర్‌ను, ప్రజలను అవమాన పరచడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తనను నాన్ లోకల్ అని విమర్శించి, పెందుర్తికి చెందిన వ్యక్తికి ఎలా మద్దతిస్తున్నారని గవిరెడ్డి, పీవీజీని ప్రశ్నించారు. మాడుగులలో టీడీపీని భూస్థాపితం చేయడమే లక్ష్యంగా ప్యాకేజీ స్టార్లు స్వార్థ రాజకీయాలకు తెరలేపారని పైలా ఘాటుగా విమర్శించారు. బండారును వారిద్దరూ ఓడించి వెనక్కి పంపించడం ఖాయమన్నారు. గ్రామాల్లో గ్రూపు రాజకీయాలతో ఎంతోమంది టీడీపీ శ్రేణుల జీవితాలను నాశనం చేసిన నీచుడు గవిరెడ్డి అని ధ్వజమెత్తారు. గ్రామాలకు వస్తే గవిరెడ్డిని తరిమి తరిమి కొట్టాలని కోరారు. కుట్ర రాజకీయాల నుంచి మాడుగులను కాపాడుకుందామన్నారు. ఈ నెల 25వ తేదీలోగా అధిష్ఠానం దిగివచ్చి తనకు బి–ఫారం ఇవ్వాలని, లేకుంటే 26న కె.కోటపాడులో భారీ బహిరంగ సభ నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని అల్టిమేటం జారీ చేశారు. మాడుగుల టీడీపీ అభ్యర్థి మార్పులో అనకాపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ పాత్ర ఉందని పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బహిరంగంగా విమర్శించారు. చీడికాడలో పైలా ప్రసాదరావుతో కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మాడుగుల అభ్యర్థి పైలా ప్రసాదరావు అని, ఎలాంటి మార్పు ఉండబోదని ప్రకటించి ఇలా కుట్రలు చేయడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాన్ లోకల్ వ్యక్తి ఎంపీ అభ్యర్థికి సైతం తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

ఎన్నికల కోడ్ అతిక్రమణలపై సమాచారమివ్వండి...

- ఫిర్యాదులకు కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 08924 226599
- ఎంసీసీ నోడల్ అధికారి ప్రసాద్

తుమ్మపాల : సార్వత్రిక ఎన్నికల్లో నియమావళిని సంపూర్ణంగా అమలు చేసేందుకు ప్రజలు సహకరించాలని ఎంసీసీ నోడల్ అధికారి బి.ప్రసాద్ కోరారు. నియమావళి అమలుకు జిల్లాలో నిరంతరం ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌ల ద్వారా నిఘా పెట్టి వీడియోలు తీస్తున్నట్టు చెప్పారు. అదేవిధంగా పోలీసు, ఎక్సైజ్ అధికారులు నిరంతరం నిఘాలో సారా, గంజాయి, మత్తు పదార్థాలు పట్టుబడుతున్నాయని తెలిపారు. ఎక్కడైనా నియమావళి ఉల్లంఘనలు జరుగుతున్నా, జరిగే అవకాశం ఉన్నట్టు తెలిసినా ప్రజలు వెంటనే కంట్రోల్ రూమ్ ఫోన్ నెం .08924 226599 కు ఫోన్ చేయాలని కోరారు. ఫోన్ కాల్ అందుకున్న వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు రంగంలోకి దిగుతాయన్నారు. అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీల నిర్వహణ, నిషిద్ధ ప్రాంతాలైన ప్రార్థనా స్థలాలలో, కులాలు, మతాల వారీగా సమావేశాలు నిర్వహించడం, కానుకలు అందజేయడం, విలువైన ఆభరణాలు, ఉపకరణాలు పంచడం, ప్రలోభాలకు, ఆకర్షణలకు గురిచేయడం వంటి చర్యలు ఎవరు చేపట్టినా వెంటనే తెలపాలన్నారు. డబ్బు, సారా, గంజాయి వంటి మత్తు పదార్థాలు నిల్వ చేయడం, సరఫరా చేయడం నేరమని వాటి ఆచూకీ తెలిసిన తక్షణమే ఫోన్ చేయవచ్చన్నారు. అనుమతి లేని బ్యానర్లు, హోర్డింగ్‌లు, కరపత్రాలు, గోడపత్రికలు, ఫ్లెక్సీలు నిషిద్ధమన్నారు. అనుమతి లేని ప్రాంతాల్లో ప్రసంగాలు చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగేలా పెద్ద శబ్దాలతో లౌడ్ స్పీకర్లలో ప్రచారం చేయడం, ప్రజలను పదే పదే ఒత్తిడి చేయడం, పరోక్షంగా హెచ్చరికలు చేయడం కూడా నిబంధనలను ఉల్లంఘించమేనని చెప్పారు.

అధిక నగదు, విలువైన వస్తువులతో ప్రయాణించొద్దు

తుమ్మపాల: జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎక్కువ మొత్తంలో నగదు, విలువైన ఆభరణాలు, వస్తువులతో ప్రయాణాలు చేయవద్దని గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్ ఎల్.డి.ఎం. సత్యనారాయణ తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ టీమ్‌ల వారిచే సీజ్ చేయబడి, ఎఫ్ఐఆర్ నమోదు కాకుండా, రాజకీయ పార్టీలతో సంబంధం లేని ప్రజలు తమ అవసరాల నిమిత్తం తీసుకువెళ్తున్న నగదు, వస్తువులను తగిన ఆధారాలతో కమిటీ విచారణ చేస్తుందన్నారు. ప్రజలు ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుని తమ అవసర నిమిత్తం ముఖ్యమైన వస్తువులను మాత్రమే తీసుకువెళ్లాలని సూచించారు. పట్టుబడిన సొమ్ము, వస్తువులపై తగిన ఆధారాలు చూపించి టీమ్‌ల వారిచే స్టేట్‌మెంట్ చేయించుకోవాలన్నారు. అనంతరం జిల్లా గ్రీవెన్స్ కమిటీని సంప్రదించాలన్నారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. మరింత సమాచారం కోసం లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ 92901 29847కు సంప్రదించాలన్నారు.

పార్లమెంట్‌కు 1, అసెంబ్లీకి 13 నామినేషన్లు



రిటర్నింగ్ అధికారి జాహ్నవికి నామినేషన్ పత్రాలను అందజేస్తున్న జైభారత్ అభ్యర్థి కనిశెట్టి సురేష్‌బాబు

తుమ్మపాల: జిల్లాలో పార్లమెంట్‌కు ఒకటి, అసెంబ్లీ స్థానాలకు 13 నామినేషన్లు మంగళవారం దాఖలయ్యాయి. పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా కర్రి విజయలక్ష్మి (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా) నామినేషన్ వేశారు. అసెంబ్లీ నియోజకవర్గాలలో నర్సీపట్నం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పెట్ల ఉమాశంకర్ గణేష్, పెట్ల కళావతి రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా బయపురెడ్డి భద్రాచలం నామినేషన్లు దాఖలు చేశారు. చోడవరం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జగత శ్రీనివాసరావు, మాడుగుల నుంచి టీడీపీ అభ్యర్థిగా బండారు సత్యనారాయణమూర్తి, అనకాపల్లి నుంచి జైభారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా కనిశెట్టి సురేష్‌బాబు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఇళ్ల రామ గంగాధరరావు, అవినాష్ ఇళ్ల, స్వతంత్ర అభ్యర్థిగా వి.వి.రామచంద్రరావు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా పొలమరశెట్టి అంబికాదేవి, యలమంచిలి నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా సుందరపు రవికుమార్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకాల అనంతరామనర్సింగరావు, పాయకరావుపేట నుంచి స్వతంత్ర అభ్యర్థిగా యేసయ్య బుర్తి, టీడీపీ నుంచి అనిత వంగలపూడి నామినేషన్లు సమర్పించారు.

అనకాపల్లి అసెంబ్లీ స్థానానికి రెండు నామినేషన్లు

అనకాపల్లి: అనకాపల్లి అసెంబ్లీ స్థానానికి మంగళవారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. జైభారత్ పార్టీ తరఫున కనిశెట్టి సురేష్‌బాబు, కాంగ్రెస్ తరఫున ఐ.ఆర్. గంగాధర్‌లు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవికి అందజేశారు.

నేడు లక్ష్మీనృసింహస్వామికి పుష్పాంజలి



పూజలు చేస్తున్న అర్చకుడు

కశింకోట: స్థానిక లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో బుధవారం రాత్రి 7 గంటలకు పుష్పాంజలి కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆలయ అర్చకుడు అత్తిలి సత్య వెంకట కేశవ కోదండపాణి తెలిపారు. ఈ నెల 19న స్వామి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా పలు రకాల స్వీట్లు, పండ్లు, పూలతో బుధవారం స్వామి వారిని అలంకరించి పూజలు నిర్వహించనున్నట్టు ఆయన చెప్పారు. చైత్ర శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

కన్యకాపరమేశ్వరికి ప్రత్యేక పూజలు



గోపూజ చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అనకాపల్లి: స్థానిక కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం నగర సంకర్తన, గోపూజ, అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం తదితర కార్యక్రమాలను రేజేటి రామాచార్యులు ఆధ్వర్యంలో జరిపారు. అనంతరం శాంతి హోమం నిర్వహించారు. తిమ్మా పాత్రుడు చక్రవర్తి, శ్రీ వాగ్గేయ వరదాయని బృందం సభ్యులు ఆలపించిన అన్నమాచార్య కీర్తనలు, ప్రదర్శించిన కోలాటం భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రతిష్ఠ శతజయంతి ఉత్సవ చైర్మన్ కోరకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ గ్రంధి శేషుకుమార్, ఆలయ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుప్రోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



పోటీలో గెలుపొందిన విద్యార్థులతో అసోసియేషన్ సభ్యులు

అనకాపల్లి: పుస్తకమే సమస్త విజ్ఞానానికి మార్గ నిర్దేశమని సిద్ధార్థ సోషల్ సర్వీస్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు బళ్లా నాగభూషణం అన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వేల్పులవీధి జీవీఎంసీ బాలికోన్నత హైస్కూల్ ఆవరణలో విద్యార్థులకు ×పుస్తకమే..సమస్త విజ్ఞాన వరదాయకం¿ అనే అంశంపై వ్యాస రచన పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ సమయాల్లో దేశ నేతల జీవిత చరిత్ర పుస్తకాలను చదవాలన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు కె.లక్ష్మి(ప్రథమ),వి.పూజిత(ద్వితీయ), వై.అశ్విని(తృతీయ), జి.ఆశాజ్యోతి(చతుర్థ)లకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం రుదిర రాణి, అసోసియేషన్ కార్యదర్శి వినకోట నిలేష్‌గుప్తా, ఉపాధ్యక్షులు పట్నాల కృష్ణమోహన్,సహాయ కార్యదర్శి రొబ్బి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

19 మంది వలంటీర్లు రాజీనామా



ఎంపీడీవో కార్యాలయం వద్ద రాజీనామా పత్రాలను చూపిస్తున్న వలంటీర్లు

అనకాపల్లి: మండలంలోని మార్టూరు గ్రామానికి చెందిన 19 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను మంగళవారం స్థానిక ఎంపీడీవో మోహన్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు సురేష్, రాము, అప్పారావు, లక్ష్మి, ప్రసన్నలు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి వలంటీర్లుగా ప్రజలకు సేవ చేసే అవకాశం తమకు కల్పించారని, ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేయడంతో మనస్తాపానికి గురై రాజీనామ చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరణం రెవెన్యూ నాయుడు, ఎంపీటీసీ చంద్రరావు, వలంటీర్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమజ్జయంతి

కశింకోట: పలు గ్రామాల్లో మంగళవారం హనుమజ్జయంతిని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక రిక్షా స్టాండ్ వద్ద అభయాంజనేయస్వామి, గవరపేటలోని హనుమాన్ ఆలయాల్లో స్వామి విగ్రహాలకు తమలపాకులు, నిమ్మకాయల మాలలు వేసి ప్రత్యేక పూజలు జరిపారు.కుమ్మరి వీధిలోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామిని పూలమాలలతో అలంకరించి పూజలు నిర్వహించారు. కనకమహాలక్ష్మి వీధి, పూసర్లవీధి, వడ్డి వీధి, బయ్యవరం, పేరంటాలపాలెం, ఎ.ఎస్. పేట, నరసింగబిల్లి, నూతలగుంటపాలెం, పల్లపు సోమవరం, ఉగ్గినపాలెం, జి.భీమవరం, తేగాడలలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.

విశాఖ నుంచి వేసవి ప్రత్యేక రైళ్లు

తాటిచెట్లపాలెం(విశాఖ) : ప్రయాణికుల సౌకర్యార్థం విశాఖపట్నం నుంచి చెన్నై, హతియాలకు వేసవి ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.

విశాఖపట్నం–చెన్నై ఎగ్మోర్–విశాఖపట్నం స్పెషల్స్

విశాఖపట్నం–చెన్నై ఎగ్మోర్ (08557) సమ్మర్ స్పెషల్ ప్రతి శనివారం రాత్రి 7 గంటలకు విశాఖపట్నంలో బయల్దేరి మరుసటిరోజు ఉదయం 8.45 గంటలకు చెన్నై ఎగ్మోర్ చేరుకుంటుంది. ఈ రైలు జూన్ 29వ తేదీ వరకు నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో చెన్నై ఎగ్మోర్– విశాఖపట్నం(08588) రైలు ప్రతి ఆదివారం ఉదయం 10.30 గంటలకు చెన్నై ఎగ్మోర్‌లో బయల్దేరి అదేరోజు రాత్రి 10.35 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు జూన్ 30వ తేదీ వరకు నడుస్తుంది.

విశాఖపట్నం–హతియా–విశాఖపట్నం సమ్మర్ స్పెషల్స్

విశాఖపట్నం–హతియా(08555) సమ్మర్ స్పెషల్ ప్రతి ఆదివారం రాత్రి 11.50 గంటలకు విశాఖపట్నంలో బయల్దేరి మరుసటిరోజు మధ్యాహ్నం 2.35 గంటలకు హతియా చేరుకుంటుంది. ఈ రైలు జూన్ 30వ తేదీ వరకు నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో హతియా–విశాఖపట్నం(08556) సమ్మర్ స్పెషల్ ప్రతి సోమవారం సాయంత్రం 4గంటలకు హతియాలో బయల్దేరి మరుసటిరోజు ఉదయం 9.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు జులై 1వ తేదీ వరకు నడుస్తుంది.

అప్పుల బాధతో వ్యక్తి మృతి



సంఘటన స్థలంలో పరిశీలిస్తున్న పోలీసులు



రమణబాబు (ఫైల్)

అనకాపల్లి : అప్పుల బాధ తట్టుకోలేక మనస్తాపంతో స్థానిక కుమ్మరి వీధికి చెందిన కొత్తూరు రమణబాబు (32) ఇంటి సమీపంలో సెల్ఫీ వీడియో తీసుకుని మంగళవారం తెల్లవారుజామున ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు పట్టణ దిశ పోలీస్‌స్టేషన సమీపంలో సెల్‌ఫోన్ దుకాణంలో పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే సోమవారం రాత్రి దుకాణం నుంచి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి పడుకున్నాడు, తెల్లవారుజాము 3గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వచ్చి మహానందీశ్వరుడు ఆలయ సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న గృహ పిల్లర్‌కు ఉరి వేసుకున్నాడు. అంతకు ముందు మృతుడు సెల్ఫీ తీసుకుని భార్యకు, స్నేహితులకు పంపించాడు. మృతుడికి భార్య గంగాభవాని, పాప, బాబు ఉన్నారు. విషయం తెలుసుకున్న పట్టణ సీఐ జి.శంకర్‌రావు, ఎస్ఐ సత్యనారాయణ, క్లూస్ టీం బృందం సంఘటన స్థలానికి చేరుకుని మృతుని వివరాలను సేకరించి, పోస్టుమార్టం నిమిత్తం ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు. రమణబాబు భార్య గంగా భవానీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

250 మందికి వైద్య పరీక్షలు



రోగిని పరీక్షిస్తున్న వైద్యాధికారి తిరుపతిరావు

అనకాపల్లి: పిసినికాడ సచివాలయం పరిధి బీఆర్టీ కాలనీ విలేజ్ హెల్త్ క్లీనిక్‌లో మంగళవారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరంలో 250 మందికి వైద్యసేవలందించినట్టు కశింకోట పీహెచ్‌సీ వైద్యాధికారి తిరుపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రతిఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. శిబిరంలో వైద్యులు మానస, సురేష్, పావని వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య సిబ్బంది సత్యనారాయణ, పరమానందరావు, సత్యవతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రాక

- భద్రత ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు



నెహ్రూచౌక్‌ను పరిశీలిస్తున్న ఎన్ఎస్‌జీ డీఎస్పీ రాకేష్‌కుమార్, పోలీస్ సిబ్బంది

అనకాపల్లి: స్థానిక నెహ్రూచౌక్‌లో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ బుధవారం సాయంత్రం 6 గంటలకు బహిరంగ సమావేశం నిర్వహించనున్నారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ డీఎస్పీ రాకేష్ కుమార్.. అనకాపల్లి డీఎస్పీ అప్పలరాజు, సిబ్బందితో కలిసి సుంకర మెట్ట జంక్షన్ నుంచి నెహ్రూ చౌక్ వరకు రహదారిని పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లపై చర్చించారు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా మంగళవారం 372 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 298 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ (ఫోన్ నంబర్ 08924223595)ని సంప్రదించవచ్చు.

అప్పన్న ఉంగరం చోరీ

- సింహగిరిపై ఘనంగా మృగయోత్సవం
- అశ్వవాహనంపై కనువిందు చేసిన అప్పన్న
- నేడు వినోదోత్సవం

సింహాచలం : సింహగిరిపై నిర్వహిస్తున్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాల్లో భాగంగా ఆరో రోజు మంగళవారం రాత్రి సింహగిరి మాడ వీధుల్లో మృగయోత్సవం (దొంగలదోపు) ఉత్సవాన్ని విశేషంగా నిర్వహించారు.

ఉత్సవం సాగిందిలా...

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామికి రాజాయాలంకారం చేసి అశ్వవాహనంపైన, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను పల్లకీలోను, తిరుమంగై ఆళ్వారుని వేరొక పల్లకీలో ఉంచి సింహగిరి మాడ వీధుల్లో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నీలుడిగాను, అతన్ని పట్టుకునేందుకు స్వామి దూతగాను అర్చకులు మాడ వీధుల్లో ఉత్సవం నిర్వహించారు. దారిదోపిడీ ఘట్టాలను కళ్లకు కట్టేలా అర్చకులు అభినయించారు. స్వామికి, అమ్మవార్లకు, తిరుమంగై ఆళ్వారుకు విశేష పూజలు నిర్వహించారు. స్వామివారి ఉంగరాన్ని వెతుక్కునే ఘట్టాన్ని బుధవారం ఉదయం వినోదోత్సవంగా నిర్వహించనున్నారు.

నేత్రపర్వం.. వసంతోత్సవం

సింహాచలం: సింహగిరి వర్ణశోభితమైంది. శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా ఆరో రోజు మంగళవారం చూర్ణోత్సవం, వసంతోత్సవం, చక్రస్నానాలను వైభవంగా జరిపించారు. ఉదయం 6.30 గంటలకు కార్యక్రమాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ముందుగా స్వామి వారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను, చక్రపెరుమాళ్లు, ఆళ్వారులను కల్యాణ మండపంలో అధిష్ఠింపజేసి, విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం నిర్వహించారు. పసుపుకొమ్ములను దంచి కొట్నాలు సేవ జరిపించారు. వసంతాలను ఉత్సవమూర్తుల వద్ద ఉంచి పూజలు చేశారు. అనంతరం అర్చకులు ఆలయ బేడా ప్రదక్షిణ చేసి, అంతరాలయంలో ఉన్న స్వామివారి మూల విరాట్‌కి, ఆలయంలో కొలువు దీరిన దేవతా మూర్తులకు ఆ వసంతాలను సమర్పించారు. అక్కడి నుంచి వసంతాలను మళ్లీ కల్యాణ మండపానికి ప్రదక్షిణగా తీసుకొచ్చి ఉత్సవ మూర్తులకు సమర్పించారు. అనంతరం ఆ వసంతాలను అర్చకులు భక్తులపై చల్లారు. తదుపరి అర్చకులు, సిబ్బంది, భక్తులు వసంతాలను ఒకరిపై ఒకరు జల్లుకుని సందడి చేశారు.

గంగధార వద్ద చక్రస్నానం

ఉత్సవమూర్తులను ఒక పల్లకీలో, చక్రపెరుమాళ్లు, ఆళ్వారులను మరో పల్లకీలో గంగధార వద్దకు తిరువీధిగా తీసుకెళ్లారు. అక్కడ గంగధార, పంచామృతాలతో పంచ కలశ స్నపనం నిర్వహించారు. చక్రస్నానాన్ని ఘనంగా నిర్వహించారు. చక్రపెరుమాళ్లను గంగధార నీటి ప్రవాహం వద్ద ఉంచి ఆ నీటిని భక్తులపై పడేలా చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్నానమాచరించారు. తదుపరి ఉత్సవమూర్తులకు విశేష అలంకరణ చేసి ఆలయంలో తిరువీధి నిర్వహించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో పూర్ణాహుతి సమర్పించారు.

ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఇరగవరపు రమణాచార్యులు, పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు, అర్చకులు, వేదపండితులు, పారాయణదారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి దంపతులు పాల్గొన్నారు.



గంగధార వద్ద చక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకులు





కత్తిపట్టుకుని దారి దోపిడీకి పాల్పడుతున్న నీలుడు వేషధారణలో పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు, ఆయనను నిలువరిస్తున్న అర్చకుడు